కర్నూలు | నంద్యాల

వార్త

1 అక్టోబర్ 2025 బుధవారం పేజీలు 4

## బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరగాలి

**: 800 మంది పోలీసులతో బందోబస్తు**

**కర్నూలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీ గురువారం రాత్రి దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఉత్సవం కోసం 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందులో 7 మంది డీఎస్పీలు, 50 మంది సిఐలు/ఆర్ఐలు, 59 మంది ఎస్సైలు/ఆర్ఎస్సైలు, 95 మంది ఎఎస్సైలు/ఎఆర్ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 200 మంది సివిల్ మరియు ఎఆర్ కానిస్టేబుళ్లు, 18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 90 మంది హోం గార్డులు విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఉత్సవం సందర్భంగా 5 చెక్ పోస్టులు, 10 పికెట్లు ఏర్పాటు చేయగా, 100 నైట్ విజన్ సీసీ కెమెరాలు, 700 ఎల్ఈడీ లైట్లు, 10 డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలు, కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచుతున్నామని చెప్పారు. అదేవిధంగా ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంబులెన్స్ సేవలను కూడా సిద్ధం చేసినట్టు తెలిపారు. దేవరగట్టు పరిసర గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడినవారిని, అక్రమ మద్యం రవాణాలో పాల్గొన్నవారిని గుర్తించి 198 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నామని ఎస్పీ వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహించామని చెప్పారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టి ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. బన్ని ఉత్సవం కర్రల సమరం కాదని, అది కేవలం సంప్రదాయ బహిరంగ ఊరేగింపు మాత్రమేనని ఎస్పీ స్పష్టం చేశారు. కర్రల సమరమనే పదాన్ని మీడియా ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఉత్సవంలో మద్యం సేవించి కర్రలతో పాల్గొనడం వల్ల గాయాలు కలగవచ్చని హెచ్చరించారు. చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీ, బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ సందర్భంగా భక్తుల్లో మార్పు రావాలని, కర్రల సమరానికి స్వస్తి పలకాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ జోగుళాంబకు.. ప్రభుత్వ లాంఛనాలు

**: శ్రీ జోగుళాంబ సమేత బాలబ్రహ్మేశ్వరస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పన**

**; ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి**





**కర్నూలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అలంపూర్ క్షేత్రంలోని శ్రీ జోగుళాంబ సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళవారం ఉదయం స్వామి, అమ్మవార్లను కలెక్టర్ దర్శించుకున్నారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం అందుకున్న కలెక్టర్ పట్టువస్త్రాలను సమర్పించారు. వేద పండితులు వేదాశీర్వచనాలతో తీర్థప్రసాదాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,"ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున జోగుళాంబ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించే ఆనవాయితీ కొనసాగుతుంది. దసరా శరన్నవ రాత్రుల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. స్వామి, అమ్మవారి దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి" అని ఆకాంక్షించారు. కలెక్టర్‌తో పాటు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి. సుధాకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దేవరగట్టు సంబరం.. ఓ సమరమే..!

- శ్రీ మాలమల్లేశ్వరస్వామిల వేడుక ఓ చరిత్ర
- సెప్టెంబరు 27నుండి కంకణాధారణతో ప్రారంభమైన దేవరగట్టు బన్ని ఉత్సవాలు





రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు బన్ని ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రతిఏటా దేవరగట్టు ఉత్సవాలు దసరా(విజయదశమి)రోజున అత్యంత వైభవంగా జరుపుకుంటారు. పూర్వం పురాణకథ ఆధారంగా అప్పటి నుండి ఇప్పటిదాక ఆనవాయితీగా దేవరగట్టు ఉత్సవాలను పండుగలా నిర్వహిస్తారు. ఈ వేడుకలను తిలకించడానికి ప్రతిఏట లక్షమందికి పైగా భక్తులు ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి తరలివస్తారు. బన్ని ఉత్సవం రోజు అర్ధరాత్రి దేవరగట్టు కొండపై నుండి మాలమల్లేశ్వరస్వామి ఉత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఉత్సవం పురస్కరించుకుని చుట్టూముట్టు గ్రామాల ప్రజలు రింగుల కర్రలతో దివిటీలు చేతబట్టి కొండపైకి కాగడాలతో ప్రజలు తండోపతండాలు కదిలివస్తున్న తీరు అశేష ప్రేక్షక జనాలను మంత్రముగ్ధులను చేస్తుంది.



**ఆలూరు,సెప్టెంబరు 30,ప్రభాతవార్త**

**చరిత్రను అవలోకిద్దాం:**

పూర్వం లోకకళ్యాణం కోసం వర్షాలు,పంటలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రుషులు,మహర్షులు నెరనికితాండ,కొత్తకోట గ్రామాల సమీపంలోని 800అడుగుల పైబాగాన ఉన్న దేవరగట్టు కొండపై యజ్ఞయాగాలు నిర్వహించేవారు. మహాయజ్ఞంగా దేవతమూర్తుల ఆశీస్సులకై నిర్వహిస్తున్న ఈ యజ్ఞాన్ని భగ్నం చేయాలనే దురాలోచనతో మణి,మల్లాసురుడు అనే ఇద్దరు రాక్షసులు రుషులు,మహర్షులపై దాడిచేసి చిత్రహింసలకు గురిచేస్తూ నరకయాతన పెట్టేవారు. రాక్షసులను ఎదురించలేక యజ్ఞదాలు నిర్వహిస్తున్న రుషులు,మహర్షులు బ్రహ్మలోకానికి వెళ్లి బ్రహ్మను శరణుశరణు దేవాంటూ రాక్షసుల బారి నుండి రక్షించమని వేడుకొంటారు. బ్రహ్మ వారితో మాట్లాడుతూ మణి,మల్లాసురుల నుండి మిమ్మల్ని రక్షించాలంటే నావల్ల కాదు విష్ణుమూర్తి మిమ్మల్ని రక్షిస్తాడంటూ రుషులకు, మహర్షులకు బ్రహ్మ సూచిస్తాడు. దీంతో మహామునులు వైకుంఠం వెళ్లి విష్ణుమూర్తిని వేడుకుంటారు. రాక్షసుల బారి నుండి తమను ఇటు ప్రజలను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుంటారు.

• వివరాలు 2లో

## కారు ఢీ కొని గొర్రెల కాపరి మృతి ..

**: 30 గొర్రెలు మృతి**





**కర్నూలు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం దగ్గర నేషనల్ హైవే పై బస్తీపాడు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కురువ ఎల్లరాముడు కారు ఆక్సిడెంట్ లో అక్కడికి అక్కడే మరణించారు.30 గొర్రెలు చనిపోయినాయి,20 గొర్రెలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి.ఇతనికి 4చిన్న కూతురులు ఉన్నారు.చనిపోయిన ఎల్లరాముడు కి 50లక్షలు ఎక్స్ గ్రెసియా చెల్లించాలి.మరణించిన జీవాలకు ఒక్కొక్క జీవానికి 20వేల రూపాయలు ఇచ్చి పిల్లలను ప్రభుత్వమే చదివించాలి. ఈ సందర్భంగా గొర్రెల కాపరుల జిల్లా చైర్మెన్ కె.ఎ శ్రీనివాసులు, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ పర్ల శేఖర్, కురువ సంఘం నాయకులు గుడిసె శివన్న, రంగస్వామి, ధనుంజయ, కొత్తపల్లి దేవేంద్ర, శివరాం, తౌడు శ్రీనివాసులు, కె సి నాగన్న, తిరుపాలు, లీలమ్మ తదితరులు సంఘటన స్థలాన్ని చేరుకుని ప్రమాదం జరిగిన తీరును స్థానికులతో తెలుసుకున్నారు. ప్రభుత్వం స్పందించి మృతిని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని మృతి చెందిన గొర్రెలకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సంఘటనపై ఉలిందకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఆటోను ఢీకొన్న బియ్యం లారీ ముగ్గురు మృతి

**– ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి మృతి**

**పత్తికొండ,సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** నియోజకవర్గం కేంద్రమైన పత్తికొండలో ఆగి ఉన్న ఆటోను వెనుక నుండి వచ్చిన బియ్యం లారీ ఢీ కొనడంతో ముక్కెళ్ళ గ్రామానికి చెందిన భూమిక (36), శిరీష(65), నిఖిత(3) మృతి చెందారు. మంగళవారం ముక్కెళ్ళ గ్రామం నుండి పత్తికొండలో పండుగ బట్టలు, సరుకులు తీసుకొని ముక్కెళ్ళకు వెళ్ళడానికి ఆటోలో కూర్చున్నారు. ఇంతలో వారిని లారీ రూపంలో మృత్యువు కబళించింధి. కళ్ళ ముందరే ఘోరంగా ప్రమాదం జరగడంతో అందరు ఆశ్చర్యపోయారు. ఈ దావాణంలో గ్రామనికి సమాచారం చేరడంతో అక్కడ అంతా విషాధఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, భంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.





## అధి(కారు)ల.. బాగోతం..!

- ప్రతి నెలా రూ. వేలల్లో డ్రా
- రెవెన్యూ శాఖ, మునిసిపల్ అధికారుల దర్జా
- సొంత కార్లకు అద్దె వసూలు..?
- రెవెన్యూ, మునిసిపాలిటీలో సిబ్బందిదే డీజిల్, పెట్రోల్ బాధ్యత..?
- ప్రభుత్వ ఆదాయానికి గండి..!

జిల్లా పరిధిలోని కొందరు తహసీల్దార్లు, మునిసిపాలిటీ అధికారులు కక్కుర్తితో పరువు పోతోంది. ప్రతి నెలా అద్దె కారు కోసం ప్రభుత్వం చెల్లించే డబ్బు కోసం కొందరు అధికారులు నిబంధనలకు నీళ్లొదిలి వ్యవహరిస్తున్నారు. అద్దె కార్లు కాకుండా సొంతకార్లే వాడుతూ బిల్లులు చేసుకుంటున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీల పేర్లతో కార్లు తీసుకుని వాడుకుంటున్నారు. ఎల్లో బోర్డున్న ఇతర కార్ల నంబర్లు పెట్టి ప్రతి నెలా రూ.వేల బిల్లు డ్రా చేసుకుంటున్నట్లు సమాచారం. వీరిలో చాలామంది సొంతంగా డ్రైవింగ్ చేసుకుంటున్నారు. మరికొందరు డ్రైవర్లపై ఆధారపడుతు న్నారు. అంటే డ్రైవర్లున్నవారికి రూ.15 వేల వరకు ఖర్చు వస్తుంది. లేని వారికి అది కూడా మిగిలిపోతుంది. మరి కొందరు ఘనులు నౌకర్లనే కారు డ్రైవ ర్లుగా వాడేస్తున్నారట. దీంతో ప్రభుత్వం అందజేసే మొత్తం రూ. వేలు నేరుగా ఖాతాలో పడిపోతుందంటా. ఈ కార్ల బాగోతం ప్రభుత్వ శాఖలోని కొందరు ఉన్నతాధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

**కర్నూలు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ ఆదాయానికి గండి..! రెవెన్యూ అధికారులు సొంత కార్లు ఉపయోగించడం వల్ల రెండు నష్టాలున్నాయి. అధికారులకు ప్రభుత్వం నుంచి ప్రతి నెలా రూ. వేలు కారు సౌకర్యం కోసం ప్రభుత్వం నిధులు ఇస్తోంది. కానీ అధికారులు దుర్వినియోగం చేస్తున్నారు. ఏదైనా అద్దె కారు తీసుకుంటే సంబంధిత వాహన డ్రైవర్కు ఉపాధి కల్పించినవార వుతారు. దీంతో కొంతవరకు నిరుద్యోగ సమస్య తీరే పరిస్థితి ఉంది. ఎల్లోబోర్డు వాహనం ఉన్నవారు లైఫ్ ట్యాక్స్ కింద ప్రభుత్వానికి రూ.80వేలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. అయితే అధికారులు వైట్ బోర్డున్న సొంత వాహనాలు వాడుతుండటం వల్ల ప్రజలు, ప్రభుత్వానికి నష్టం కలుగుతోంది.ప్రభుత్వ శాఖల్లో సిబ్బందిదే పెట్రోల్, డీజిల్ బాధ్యత? ప్రభుత్వ శాఖల అధికారులు దర్జాగా ప్రతి నెలా డబ్బు గడించడమే కాకుండా కారుకు డీజిల్, పెట్రోల్ కూడా ఉచితంగానే పొందుతున్నట్లు తెలిసింది. ఏదైనా భూమి విషయంలో పని చేసి పెట్టినందుకు కొందరు పెట్రోల్, డీజిల్....

• వివరాలు 2లో

## శ్రీశైలంలో తొమ్మిదవరోజు దసరా మహోత్సవాలు

**: సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి**




**శ్రీశైలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి తొమ్మిదవరోజులో భాగంగా నేడు సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సిద్ధిదాయిని అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి సిద్ధిదాయిని అలంకారంలో అలానే శ్రీమల్లికార్జున స్వామి అమ్మవారు కైలాసవహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్సవానికి బయలు దేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహారించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్రమంలో అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## అహోబిలంలో జిల్లా కలెక్టర్, మద్రాస్ హైకోర్టు జస్టిస్.. ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం క్షేత్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మద్రాస్ హైకోర్టు జస్టిస్ పి టి ఆశా శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కుటుంబానికి, హైకోర్టు జస్టిస్ పి టి ఆశాలకు వేదపండితులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో వేరు వేరుగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి వేరు వేరుగా పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, తమిళనాడు హైకోర్టు జస్టిస్ ఆశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ మాస్టర్‌ల.. పాత్ర ఎంత..?

- టీచర్ పోస్టుల పేరుతో భారీ దోపిడి
- జిల్లాలో 100 మంది వరకు బాధితులు
- ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.3 నుంచి రూ.5 లక్షలు
- ఎంఈఓ లు, హెచ్ఎం లను కాపాడుకుంటున్న అధికారులు

• వివరాలు 2లో



కర్నూలు జిల్లాలో టీచర్ ఉద్యోగాల పేరుతో జరిగిన మోసాలలో హెడ్ మాస్టర్ ల పాత్ర ఎంత.. అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తోంది. సదరు హెడ్మాస్టర్ లు సహకరించకపోతే.. అంతటి స్కాం జరిగే అవకాశమే లేదు... మూడు నెలల పాటు సాగిన స్కాంలో హెడ్మాస్టర్ల సహకారమే ప్రధానమన్న వాదన ఉంది.. అయితే తమ హెడ్మాస్టర్లు అమాయకులంటూ.. నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ను గుర్తించలేకపోయారంటూ.. వారి పైఅధికారులు వెనకేసుకొస్తున్నారు.. ఇందులో సదరు పైఅధికారుల ఆంతర్యం ఏమిటి... జరిగిన తప్పులో నిజాలు నెగ్గ తీసి.. విద్యాశాఖ పరువు కాపాడాల్సిన అధికారులు.. తప్పును కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారా... అనే చర్చ జరుగుతోంది.




**కర్నూలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని పాఠశాలల్లోని టీచర్ పోస్టుల ఖాళీలను అడ్డుపెట్టుకొని ఓ ముఠా నిరుద్యోగులను నిలువునా ముంచిది. టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న పాఠశాలలలో టీచర్లను నియమిస్తున్నామంటూ జూన్ నెల నుండి కొత్త నాటకానికి తెర తీశారు. సుమారు వందమంది వరకు నిరుద్యోగులు వారి వలలో పడ్డారు. ఒక్కో నిరుద్యోగి 3 లక్షల నుండి 5 లక్షల వరకు సదరు ముటాకు చెల్లించుకున్నారు. జూన్ నెలలో పాఠశాలలు తెరిచినప్పటి నుండి ప్రారంభమైన ఈ మోసం, నాలుగు నెలల పాటు సాగింది. నిరుద్యోగులకు వలవేయడం.. వారి నుంచి లక్షల రూపాయలు తీసుకోవడం.. టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న పాఠశాలలో ఉద్యోగం అంటూ నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. సదర అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకుని పాఠశాలకు వెళ్లి నిరుద్యోగులు టీచర్లుగా జాయిన్ అయిపోయారు. వారికి మూడు నెలల పాటు జీతాలు కూడా ఇచ్చారు. అయితే జీతాలు సీఎంఎఫ్ఎస్ ద్వారా కాకుండా ప్రైవేట్ గా ఇచ్చారు. ఈ వ్యవహారంలో సదరు మోసగాళ్లు ఇచ్చిన నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ను పాఠశాల హెడ్మాస్టర్లు అంగీకరించడమే కీలకం. సదరు అపాయింట్మెంట్ ఆర్డర్ చూసిన ఎవరైనా నకిలీ అని ఇట్టే చెప్పేస్తారు. అలాంటి ఆర్డర్ ను హెడ్మాస్టర్లు అంగీకరించారు. అంతేకాక నెలవారి జీతాల బిల్లులలో వారి పేర్లు పొందుపరచ వద్దని.. వారికి ప్రత్యేకంగా జీతాలు ఇస్తామని సదరు ముఠా చెప్పడానికి కూడా సహకరించారు. మూడు నెలల కాలంలో.. నకిలీ అపాయింట్మెంట్లతో చేరిన టీచర్లకు సంబంధించి.. డి ఈ ఓ కార్యాలయంలో..

## కుందూలో కొట్టుకుపోయిన.. యువకుడు

**: స్పందించిన సిఐ హనుమంతునాయక్**

**: గాలించి మృతదేహం వెలికి తీత**





**కోవెలకుంట్ల, సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** కుందూ నది ఉధృతికి మోటారుబైకుతో సహా కొట్టుకు పోయిన సంఘటన మంగళవారకు ఉదయం చోటు చేసుకోగా కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్ చొరవతో మృతదేహాన్ని వెలికి తీశారు. సిఐ అందించిన సమాచా రము మేరకు నంద్యాల మండలం బిల్లలాపురము గ్రామానికి చెందిని షేక్ జమాల్ బాష. మంగళవారము ఉదయం స్వగ్రామంలో నుండి సంజామల మండలంలోని ముదిగేడు గ్రామానికి మోగారు బైకుపై రావడము జరిగింది. అక్కడ పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామమైన బిల్లలాపురము బైకుపై వల్లంపాడు మీదు వెల్లుతుండగా అక్కడ కుందూ నది ఉధృతి ఒక్కసారిగా పెరగడముతో బైకుతో సహా జమాల్ భాష కుందూలో కొట్టుకుని పోయాడు. దీనితో రేవనూరు పోలీసులకు కోవెలకుంట్ల తమశీలుదారుకు సమాచారము ఇవ్వడముతో తాను తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి హుటా హుటిన అక్కడకు చేరుకుని వల్లంపాడు, లింగాల,పెద్దకొప్పెర్ల గ్రామాలోని గజీతగాళ్లను రప్పించి కుందూలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా 12.30కి మృతదేహాన్ని వెలికి తీయడము జరిగిందని చెప్పారు. తండ్రి మున్నీరు పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

**ప్రజలు నది వాగులు వంకలు దాటరాదు :**

వర్షాలుకు అదికముగా కురుస్తునందును కుందూ నదితో పాటు వాగులు, వంకలు చాలా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి అందులో ఎవరు సహాసము చేసి వాగులు దాటడానాకి ప్రయత్నము చేయరాదని చెప్పారు. రెండు మూడు రోజుల పాటు ఇలాంటి వాగులు వంకలు ఉన్న ప్రదేశాల వద్దకు వెళ్లవద్దరని సిఐ హనుమంతునాయక్ కోరారు.

# దేవరగట్టు సంబరం.. ఓ సమరమే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మణి, మల్లాసురులు శివుడి భక్తులు కాబట్టి వారిని నేనేం చేయలేను. మీకు రాక్షసుల బారి నుండి కాపాడాలంటే ఒక్క పరమేశ్వరుడు మాత్రమే మిమ్మల్ని రక్షించగలడని వారికి తెలియజేస్తారు. ఏం చేయలేక చివరకు కైలాసానికి రుషులు,మహర్షులు పయనమవుతారు. కైలాసం చేరిన వెంటనే లోకకళ్యాణం కోసం యజ్ఞాలు చేసు_ంటే మణి,మల్లాసురులు అనే రాక్షసులు విధ్వంసం సృష్టించి భయాందోళనలకు గురిచేస్తున్నారని పరమేశ్వరుని వద్ద మొరపెట్టుకుంటారు. దీనికి పరమేశ్వరుడు స్పందించి మిమ్మల్ని రాక్షసుల బారి నుండి కాపాడుతానని రక్షణ కల్పిస్తానని వారికి వరమిస్తాడు. అప్పుడు వినాయకుడు,శక్తి తదితర ఐదురూపాలు కలిసి కాళభైరవునిలా పరమశివుడు అవతా మెత్తుతాడు. తదనంతరం దేవరగట్టు కొండల్లో మణి,మల్లాసురులతో అతిభయంకరమైన ఘోరమైన యుద్ధం చేస్తాడు. కాళభైరవుడు మొదట మణి అనే రాక్షసుడితో యుద్ధం చేసి రాక్షసుడిని అంతంచేస్తాడు. చనిపోయే సమయంలో చివరిసారిగా కాలభైరవున్ని మణి అనేరాక్షసుడు ఒక వరమివ్వాలని తన చివరి కోరికను తీర్చమని వేడుకుంటాడు. అప్పుడు పరమశివుడు నీవేం కోరుకుంటావో కోరుకో ఆ వరమిస్తానని మాట ఇస్తాడు. నాపేరు చిరస్థాయిగా ప్రతిఒక్కరికి చరిత్రలో గుర్తుండిపోయేలా ఉండాలని కాళభైవుడిని మణి రాక్షసుడు వేడుకోగా కాళభైరవుడు వరమిస్తాడు. నీపేరులో ఉన్నముందు అక్షరం చరిత్రలో నిలిచిపోయే విదంగా ఎప్పుడు వినపడేలా ప్రతిఒక్కరికి గుర్తుండేలా 'మ'ణి అనే అక్షరం గుర్తుండేలా పేరుకు ముందుగా మాళవి మల్లేశ్వరిస్వామి అని ప్రతిఒక్కరు పిలువబడతావని వరమిస్తాడు. చివరకు రాక్షస మల్లాసురుడు కూడా యుద్దంలో ఓడిపోయి ప్రాణాలు వదిలే చివరి సమయంలో కాళభైరవున్ని ఒక వరమివ్వాలని వేడుకుంటాడు. అప్పుడు మల్లాసురునితో కాళభైరవుడు నీవు ఏ వరంకావాలో కోరకోమంటాడు. అప్పుడు మల్లాసురుడు నాకు ప్రతిఏటా ఐదు మందిని బలివ్వాలని కోరుతాడు. దానికి సమ్మతించని కాళభైరవుడు నీకు చివరకు ప్రతిఏటా గొరవయ్య తొడబాగాన నుండి ఐదు పిడికెళ్లతో రక్తం ఇస్తారని వరమిస్తాడు. దీనికి సమ్మతించిని మల్లాసురుడు ఆనందిస్తూ ప్రాణాలు వదులుతాడు. పూర్వికులు,పెద్దలు పురాణకథ ఆదారంగా ఈ దేవరగట్టు ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుకుంటున్నారు. విజయానికి గుర్తుగా రుషులు,మహర్షులు,ప్రజలు కలిసి పార్వతి,పరమేశ్వరున్ని జైత్రయా త్రగా సింహాసనం కట్ట,రక్తపడి, సమీవృక్షము మీదుగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. తదనంతరం పరమేశ్వరుడు రుషులకు,మహర్షులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నన్ను భక్తిశ్రద్దలతో కొలిచిన వారికి ఎల్లప్పుడూ కాపాడతానని వరమిస్తాడు. అలాగే దేవరగట్టు పైబాగాన కూర్మావతారం (తాంబేలు)లో మీకు దర్శనమిస్తానని పేర్కొంటారు. అప్పటి నుండి ఇప్పటిదాక ప్రతిఏటా దేవరగట్టు బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తులు,ప్రజలు జరుపుకుంటారు.

**బన్ని ఉత్సవం :-** బన్ని ఉత్సవం అనగా మాళమల్లేశ్వరస్వామి జైత్రయాత్ర సందర్భంగా ఆరోజు రాత్రి 12గం॥ల సమయంలో నెరణికి గ్రామం పూజారి ఇంటి నుండి విగ్రహమూర్తులు మేళతాళాలతో నెరణికి,నెరణికితాండ,కొత్తపేట,ఎల్లార్తి గ్రామాల ప్రజలు అంతా కలిసికట్టుగా వచ్చి పాలబాష చేసి ఎవ్వరు ఘర్షణలు పడకుండా దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభిస్తారు. దేవతామూర్తుల విగ్రహాల తీసుకొని వచ్చేటప్పుడు పూర్వకాలం కొండ,గుట్టలు,చెట్లు ఉండడంతో విషసర్పాలు,జంతువుల బారినుండి మనుషులను రక్షించుకొనుటకు కర్రలు,దివిటిలు భక్తులు వెంట తీసుకొని వస్తారు. అప్పుడు ఎవరైన పొరబాటున గాయాలైతే పసుపు(బండారు)రాస్తే గాయాలు మానుతాయని క్షేమంగా ఉంటారని నేటికి భక్తుల అపార నమ్మకం. అలాగే 800అడుగుల పైబాగాన ఉన్న దేవరగట్టు(కొండ) దసర(విజయదశమి) రోజున శ్రీ మాళమల్లేశ్వరస్వాముల బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా సెప్టెంబరు 27న (శనివారం) కంకణాదారణతో ప్రారంభమవుతాయని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. అక్టోబరు 2న (గురువారం) విజయదశమి (బన్ని), మాంగళ్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర, ముళ్లబండ పాదాల కట్ట,రక్షపడి(రక్త తర్పణం చేయుట) మీదుగా శమీవృక్షం చేరుట–శమి పూజ, 3న శుక్రవారం ఉదయం నెరణికి గ్రామ ఆలయ పూజారిచే దైవవాణి(కార్ణికం), 4న శనివారం ఉదయం నెరణికి గ్రామ పురోహితులచే స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం,బండారు అర్చన, రథసంస్కారం, రథాంగహోమం, సాయంకాలం 4గంటలకు రథోత్సవం జరుగును, 5న ఆదివారం ఉదయం గొరవయ్య ఆటలు, ఇనుప గొలుసు తెంపుట, సాయంకాలం వసంతోత్సవం,సాయంత్రం 4గంటలకు కంకణ విసర్జన, 6న సోమవారం శ్రీ మాలమల్లేశ్వర స్వాములు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి. జైత్రయాత్ర సందర్భంగా బన్నిని వీక్షించడానికి ఆంధ్రాభక్తులే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఉత్సవాలలో పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు.

## హెడ్ మాస్టర్‌ల.. పాత్ర ఎంత..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం.. లేదా క్రాస్ వెరిఫికేషన్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి.. అనే ప్రశ్న వినిపిస్తోంది. చివరకు నిరుద్యోగులే తమను మోసగించారంటూ తెలుసుకున్నారు. దీంతో వ్యవహారం గుట్టు రట్టయింది. బాధితులు తమకు జీతాలు ప్రభుత్వ ట్రెజరీ ద్వారా రావడం లేదని నిలదీయడంతో వ్యవహారం బయటకు వచ్చింది. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో కేవలం బయటి వ్యక్తులను మాత్రమే దోషులుగా చూపించడం గమనార్హం. వారికి సహకరించిన హెడ్మాస్టర్ల ప్రమేయం ప్రస్తావించలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో సదరు మోసగాళ్లకు సహకరించింది ఎవరు... అనేది ప్రధానం. జిల్లాలు ఏపి పాఠశాలలో ఖాళీలు ఉన్నాయి అనే జాబితా ఎలా బయటకు వెళ్ళింది.. అనేది మొదటి ప్రశ్న. తరువాత జిల్లా విద్యాశాఖ అధికారి సంతకం కానీ, సమగ్ర శిక్ష అధికారుల సంతకం కానీ, ఫోర్జరీ చేసేందుకు సదర పేర్లతో పాటు నమూనా సంతకాలు బయటకు ఎలా వెళ్లాయి. అదే క్రమంలో మోసగాళ్ల ఇచ్చిన తప్పుడు అపాయింట్మెంట్ ఆర్డర్ ను అధికారులు ఎలా అంగీకరించారు.. హెడ్మాస్టర్ తో పాటు, మండల విద్యాశాఖ అధికారి స్థాయిలో అపాయింట్మెంట్ ఆర్డర్ సరైనదేనా కాదా అని తెలుసుకోలేని పరిస్థితి ఉందా? అయితే కొన్నిచోట్ల హెడ్మాస్టర్లు అభ్యంతరం తెలిపితే.. ఎంఈవోలు సంతకం చేశారు. మొత్తం మీద ఈ వ్యవహారంలో విద్యాశాఖ నుంచే మోసగాళ్లకు సహకారం అందింది అనేది బహిరంగ రహస్యం. ఈ పరిస్థితి ఇలా ఉండగా మోసగాళ్లపై పోలీస్ కంప్లైంట్ చేశారు. మరి శాఖా పరంగా తప్పులు చేసిన హెడ్మాస్టర్లను ఎంఈఓ లను ఎందుకు గుర్తించడం లేదు.. వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా ఎలాంటి ఆలోచన లేనట్టు ఉంది. విద్యాశాఖ పరువు తీసిన కొందరు హెడ్మాస్టర్లు పై విచారణ చేసి వారిపై సైతం క్రిమినల్ కేసులు నమోదు చేయించాల్సి ఉంది. ఇందులో బాధితులు మాత్రమే ఫిర్యాదు చేయాలి అనే అంశాన్ని పక్కనపెట్టి.. ప్రభుత్వ పాఠశాలలో నకిలీలతో మూడు నెలల పాటు విద్యార్థులకు పాఠాలు చెప్పించడంతో పాటు పాఠశాలను నకిలీలకు అప్పగించిన కోణంలో సదరు హెడ్మాస్టర్ లపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎందుకంటే జరిగిన స్కాం లో అందరూ భాగస్తులేని చెప్పాల్సిన అవసరం లేదు. తెలిసి చేశారా.. తెలియక సహకరించారా.. అనే విషయం పక్కనపెడితే బాధితులను మోసగించడంలో... విద్యాశాఖ పరువు తీయడంలో... హెడ్ మాస్టర్ పాత్ర కీలకం అని చెప్పవచ్చు. బయటి వాళ్లు ఎందరు ఎన్ని రకాల మోసాలు చేసినా... హెడ్మాస్టర్లు అంగీకరించకపోతే ఆ మోసం జరిగే పరిస్థితి లేదు. కావున జిల్లాలో జరిగిన నకిలీ టీచర్ ఉద్యోగాల స్కాంలో హెడ్మాస్టర్లు కూడా కీలకమే అనే వాదన వినిపిస్తోంది. మొత్తం మీద ఈ వ్యవహారంలో జరిగింది మోసమని స్పష్టమవుతుంది. లక్షల రూపాయలు చేతులు మారాయని తెలుస్తోంది. అయితే ఉద్దేశపూర్వకంగా చేసిందెవరు... అవగాహన లేక సహకరించింది ఎవరు... స్వార్ధ ప్రయోజనాలకు లొంగి సహకరించింది ఎవరు.. సమాచారం ఇచ్చింది ఎవరు? అన్ని తెలిసిన తమ వారిని కాపాడుకోవాలనే చందంగా నామమాత్రపు చర్యలతో ఫైల్ క్లోజ్ చేస్తున్నది ఎవరు.. అనే విషయాలు బయటకు వస్తే అందరూ దొంగలే అని సినిమా కథ లాగా ఈ వ్యవహారం ఉంటుందా..

## అధి(కారు)ల.. బాగోతం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పట్టిస్తుంటారని సమాచారం. ఎక్కువ మండలాల్లో వీఆర్ ఓలు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు(ఆర్ఐ)ల సహకారంతో పెట్రోల్, డిజిల్ పట్టిస్తున్న ట్లు తెలిసింది. పక్కన ఆదాయం పొందడంలో బిజీగా ఉండే వీఆర్ ఓలు, ఆర్ఐలు తుది సంతకాల కోసం తహసీల్దార్లతోనే పని ఎక్కువగా ఉంటుంది. దీంతో తమ అధికారికి ఇలా డీజిల్, పెట్రోల్ పోయించడంతో పాటు కొన్ని ప్రోటోకాల్ వ్యవహారాల్లో అక్రమంగా సంపాదించిన సొమ్ములో కొంత ఖర్చు పెడుతుంటారని తెలిసింది. మునిసిపాలిటీలో కూడ కొంతమంది కింది స్థాయి అధికారులతో, కాంట్రాక్టర్లతో నెల నెలా తమ కార్లకు పెట్రోల్, డీజిల్ పోయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సొంతకార్లకు అద్దె వసూళ్ల చేసుకుంటున్న అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హెచ్‌ఐవిపై అవగాహన కార్యక్రమం

**– ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యునికేషన్ క్యాంపెయిన్**

**రుద్రవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నంద్యాలజిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం మార్గదర్శకంలో చైతన్యఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా మంగళవారం రుద్రవరంలో కరపత్రాలు అందజేసి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండ సమాజంలో కలిసి జీవించాలని, హెచ్ఐవి ఎయిడ్స్,క్షయవ్యాధిసంబంధం గురించి సుఖవ్యాధులు, చికిత్స గురించి, ఎయిడ్స్ యాక్ట్ 2017 ఎఆర్‌టి మందులు, ఎపిఎస్ఎసిఎస్ యాప్ టోల్‌ఫ్రీనెంబరు 1097 గురించి తెలుపుతూ అవగాహన కల్పించారు. రుద్రవరం ఆటో యూనియన్,సిబ్బంది, ప్రాజెక్టు మేనేజర్ వర్ధనాచారి, మేరీఈ ఓఆర్ డబ్ల్యు సిద్ధమ్మ, పిఏ రోజా, రుద్రవరం ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**



స్థానిక అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి మంగళవారం శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి అత్తులూరి సుబ్రహ్మణ్యం, కుమారులు (గణేష్‌ట్రేడర్స్), వేముల లక్ష్మణస్వామి(శేషు గోల్ ్డ షాపు), మాడిశెట్టి లక్ష్మీదేవమ్మ కుమారుడు మాడిశెట్టి రాఘవేంద్ర అర్చన సేవాభక్తులు కుటుంబసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అత్తులూరి సుబ్రహ్మణ్యం,కుమారులు(గణేష్ ట్రేడర్స్) విందు దాతలుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు, ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్),డాక్టర్.రాంప్రసాద్,ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయి ప్రసాద్, కార్యవర్గసభ్యులు ఏ.క్రిష్ణకిరణ్, ఏ.కళ్యాణ్, వేములశేషు, ఓ.శ్రీధర్, సంపత్,సి.కార్తీక్, కొట్రాకాంత్ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ

**హాలహర్వి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ;**

మండలంలోని చింతకుంట, బాపురం, గూళ్యం తదితర గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలోని 12 వేల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ ప్రక్రియను వీఆర్వోలు, డీలర్లు పగడ్బందీగా పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు.

## కనకాద్రిపల్లెలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణి

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో మంగళవారం బనగానపల్లె నియోజకవర్గ టిడిపి కో కనీ ్వనర్ వీఆర్ లక్ష్మీరెడ్డి చేతులమీదుగా గ్రామంలో ఇంటింటికి తిరిగి రేషన్‌కార్డులు పంపిణి చేయడం జరిగింది. ఈయన వెంట గ్రామ టిడిపి నాయకులు పుచ్చ వెంకటమల్లారెడ్డి, ఎస్ పెద్ద పెద్దిరెడ్డి, సర ్పంచ్ బోయ శివశంకర్, పెద్ద ఓబులేసు, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, ఎంపిటిసి పెద్దన్న, గ్రామ డీలర్, సచివాలయ సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలి

**గోనెగండ్ల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**



గాజులదిన్నె ప్రాజెక్టు మత ్స్యకార్మిక సంఘం కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆ సంఘం అధ్యక్షుడు రంగస్వామినాయుడు,ప్రధాన కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం గాజులదిన్నె ప్రాజెక్టులో మత ్స్యకార్మిక సంఘం సభ్యులు జీడీపీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు రంగస్వామి మాట్లాడుతూ గత 18 రోజులుగా జీడీపీ ఇరిగేషన్ అధికారులు గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో ప్రాజెక్టులో ఉన్న చేపలు అన్ని నీటితో పాటు దిగువకు పోతున్నాయని రెండేళ్లగా పెంచుకున్న చేపలు పట్టలేక పోతున్నామని మాకు తీవ్రమైన నష్టం వచ్ ్చందని వారు తెలిపారు.ప్రభుత్వంకు గాజులదిన్నె మత ్స్య సంఘం నుంచి ప్రతి ఏడాది రూ.12లక్షలు రుసుము చెల్లిస్తున్నామని అలాగే రూ.20లక్షలు ఖర్చు చేసి 40లక్షల చేపల గుడ్లును ప్రాజెక్టులో పెంచామని అవి చేతికి అందేలోపు నీటి విడుదల చేయడంతో చేపలన్ని దిగువకు పోతున్నాయని దీంతో మాకు నష్టం వస్తుందని మా కుటుంబాలు వీదిన పడాల్సి వస్తుందని వాపోయారు.మత ్స్యసంఘం లో 337 కుటుంబాలు ఉన్నాయని ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం కింద రూ.10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ఏడాది రుసుము రూ.12లక్షలను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాటసాని జయమ్మ

**బనగానపల్లె, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



బనగానపల్లె పట్టణం మంగళవారం పేట వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో దసరా మహోత ్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి కాటసాని జయమ్మచే అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేయించారు.

## శ్రీచౌడేశ్వరీ దేవి అమ్మవారి దేవస్థాన అభివృద్దికి రూ.50 వేలు విరాళం

**బనగానపల్లె, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థాన అమ్మవారి అభివృద్ధికి నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే.నుసి పెద్ద నర్సిరెడ్డి ధర్మపత్ని కీ.శే.గుర్రమ్మల జ్ఞాపకార్థం వారి మనువడు నుసి వెంకటశేనారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.50 వేల చందాను డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెల్దుర్తి ఏఎస్పై శివరామిరెడ్డికి ఘన సన్మానం

**వెల్దుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర ్వహిస్తున్న బి.శివరామిరెడ్డి మంగళవారం పదవీవిరమణ పొందిన సందర్భంగా స్థానిక లిమాస్ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పలువురు సిఐ,ఎస్సై,పోలీసుసిబ ్బంది ఏఎస్సై శివరామిరెడ్డి,బి.పద్మావతి(దంపతులను) శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సైలు చంద్రశేఖర్‌రెడ్డి,అశోక్‌లు మాట్లాడుతూ తమతో పనిచేసినన్ని రోజుల్లో ఆయనను తాము పెద్దమనిషిగా చూశామే కాని తమ కింద పని చేసే ఉద్యోగిగా చూడలేదన్నారు.అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన ఏఎస్సై శివరామిరెడ్డి అన్నారు.ప్రభుత్వ ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీవిరమణ తప్పదన్నారు.అందరితో మంచిగా మెలిగేవాడని వక్తలు మాట్లాడారు.సన్మాన గ్రహీత ఏఎస్సై శివరామిరెడ్డి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎవరైనా తన నుంచి ఇబ్బంది పడి ఉంటే మన్నించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు,హెడ్‌కానిస్టేబుల్స్,పోలీస్‌కానిస్టేబుల్స్,హోంగార్డులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

**కొత్తపల్లె, సెప్టెబర్ 30, ప్రభాతవార్త ః**



వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటుందని కొత్తపల్లి వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి తెలిపారు. వారు మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లెలో వైసీపీ రాష్ట్రయువ నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ సమన్వకర ్త డా.దారా సుధీర్ అదేశాల మేరక డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్కు అండగా ఉంటుందన్నారు. వైసీపీలో ఇకపై కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలిస్తుందన్నారు. డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను మీడియా నాయకులు, కార్యకర్తలకు ప్రతిఒక్కరు డౌన్‌లోడ్ చేయించుకోవాలన్నారు. కార్యకర్తలను ఏవరైనా ఎటువంటి అరాచకాలకు పాల్పడిన ఈ డిజిటల్ బుక్‌లో ఎంటర్ చేయాలన్నారు. సర్పంచ్‌లు బాల యల్లయ్య, మారెన్న, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు పి నాగలక్ష్మీరెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు రహింతుల్లా, వైసీపీ మండల జోనల్ సెక్రెటరీ మునిరంగ పాల్గొన్నారు.

## మహిషాసురమర్దిని అలంకరణలో శ్రీ వాసవీమాత

**– అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఆర్యవైశ్యులు, భక్తులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు30, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వాసవీమాత శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, సంఘం సభ్యులు, మహిళా మండలి అధ్యక్షులు వి.త్రివేణి, కార్యదర్శి బూదురి సంగీత, కోశాధికారి ప్రతాప్, హిమబిందు, మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా 9 రోజులపాటు అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తారని చెప్పారు.

## ఎర్రబాడులో వర్షంకు కూలిన మట్టిగోడ

**గోనెగండ్ల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున రామయ్య, మట్టిగోడ బి.మోహన్ రేకుల సేడుపై కూలిపోయింది.ఈ సంఘటనలో ఎవ్వరికి ప్రమాదం జరగలేదు.సోమవారం రాత్రి ఇంట్లో నిద్రస్తున్న సమయంలో ఇంటి పై కప్పు నుంచి పెళ్లమని శబ్దం రావడంతో భయంతో వారు ఆరుభయటకు పురుగులు తీశారు.వెంటనే ఇంటిగోడ కూలిపోయింది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షం నీటికి నానిపోయిన మట్టిగోడ కూలినట్లు తెలుస్తుంది.కావున ప్రభుత్వం రామయ్య,మోహన్‌లకు నూతన గృహం మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరారు.

## భారత్ బంద్‌కు పెరుగుతున్న అదరణ

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



అక్టోబర్ 3వ తేదిన అల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు నిర్వహిస్తున్న భారత్ బంద్ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, కుల సంఘాలు, హక్కుల సంఘాలు, పుర ప్రముఖుల మద్దతు పెరుగుతుంది. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో అక్టోబర్ 3 శుక్రవారం నిర్వహిస్తున్న భారత్ బంద్‌కు జాయింట్ యాక్షన్ కమిటీతో పాటుగా మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం, హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ సంఘం కూడ మద్ ్దతు ప్రకటిస్తుందని సంఘం అధ్యక్షులు పెన్నెం సుధాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా, మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం నాయకులు పి ఓబులేసు, గుర్రం సామేలు, యేసు, పాల సుజాత, కరుణాకర్, షాషా వలి, న్యాయవాది గౌస్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

**ఆళగడ్డ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణం విశ్వరూపనగర్‌లోని శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రాచారిని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దసరా ఉత్సవాల సందర ్భంగా గత కొన్ని సంవత ్సరాల నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం దుర్గాష్టమి రోజు అధ్యక్షుల వారిని సన్మానిస్తారు ఈసంవత ్సరం కూడ ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయ అధ్యక్షుడు దురగడ్డ రవీ ంద్రాచారిని ఘనంగా సన్మానించారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**– ఎస్ఐ మారుతి**

**హాలహర్వి, సెప్టెంబరు30, ప్రభాతవార్త;**

అక్టోబర్ 2వ తేదీన దేవరగట్టు బన్ని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలకు తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ మారుతి సూచించారు. మంగళవారం బిలేహాల్, నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని నిట్రవట్టి, బిలేహాల్, విరుపాపురం గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. భక్తులు దేవరగట్టు ఉత్సవాలకు రింగులు తొడిగిన కర్రలను తీసుకెళ్లరాదన్నారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకోవాలన్నారు. ఉత్సవాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని 22 మందిపై బైండోవర్ కేసులు నుమోదు చేశామన్నారు. సర్పంచులు మల్లికార్జున, గాదిలింగప్ప పాల్గొన్నారు.

## 6న దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో వేలంపాటలు

**– దేవస్థా న కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్**

**గడివేముల, సెప్టెంబరు30, ప్రభాతవార్త;**

అక్టోబర్ 6వ తేదీన మండలంలోని గడిగరేవుల శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో టెంకాయలు, టీ మరియు మిఠాయిలు అమ్ముకునే హక్కుకై వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థా న కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేవస్థా నం ఆవరణలో అక్టోబర్ 6వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం పాట జరుగుతుందన్నారు. ఒక సంవత్సర కాలానికి ఈ వేలం నిర్వహిస్తుననట్లు తెలిపారు. ప్రతిపాటదారుడు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. దేవస్థానానికి పాత బకాయిలు ఉన్న వారు, వారి వారసులు, దేవస్థానంపై దావాలు వేసిన వారు వేలం పాటలో పాల్గొనరాదన్నారు. హెచ్చు పాటదారుడు పాట మొత్తంలో సగ భాగాన్ని వెంటనే చెల్లించాల్సి ఉంటుందన్నారు. దేవస్థానం విధించిన నియమ, నిబంధనలకు లోబడే ప్రతిఒక్కరూ వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నం. 9440306907 నంబర్‌ను లేదా స్థానిక ఆలయాన్ని సంప్రదించాలన్నారు.

## కుక్కల దాడి నుండి జింకను కాపాడిన మాజీ సర్పంచ్, యువకుడు

**– ఫారెస్టు అధికారులకు సురక్షితంగా జింకను అప్పగింత**

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం భానకచర్ల గ్రామ భానుముక్కల టర్నింగ్ మధ్యలో ఉన్న ఫారెస్టులో జింక వెంబడిపడి కుక్కలు దాడిచేయగా భానకచర్ల మాజీ సర్పంచ్ ఓబన్నగౌడ్, వేంపెంట గ్రామానికి చెందిన అదుర్స్, శేఖర్‌లు మోటార్ సైకిల్‌పై భానకచర్ల నుంచి ఆత్మకూరుకు వెళ్తుండగా జింకును కుక్కలు దాడిచేయడం చూసి కుక్కల నుండి జింకను సురక్షితంగా కాపాడి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఇంచార్జీ ఫారెస్టర్ వెంకటేశ్వర్లు ఫారెస్టు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని జింకను వాహనంలో తీసుకొని వెళ్లారు. జింకను కాపాడిన వారిని ఫారెస్టు అధికారి అభినందించారు.

## దుర్గాదేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**– ఘనంగా అమ్మవారి శాలలో దుర్గాష్టమి వేడుకలు – కోరిన కోరికలన్నీ నెరవేర్చడంలో దయగల తల్లి దుర్గాదేవి – ఆలయ అర్చకులు వసంతలక్ష్మి**

**గడివేముల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన గడివేములలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారంనాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో ఆశ్వయుజ శుద్ధ అష్టమి పూర్వాషాఢ నక్షత్రములో దుర్గాదేవి అష్టోత్తర శతనామావళి పఠించారు. శ్రీ దుర్గా, కాళికా మూలమంత్ర హోమం, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ నవరాత్రి సందర్భంగా 9వ రోజున పూజింపబడే దుర్గామాత యొక్క అత్యంత భయంకరమైన మరియు హింసాత్మక రూపంగా కాళికాదేవత అని నమ్ముతారని, శుంభ మరియు నిశుంభ అనే రాక్షసులను చంపడానికి పార్వతిదేవి తన దివ్యమైన బంగారు చర్మాన్ని ఒలిచినప్పుడు కాళరాత్రి దేవి ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. ఆమె తన భక్తులను రక్షించడంలో మరియు వారి కోరికలన్నింటినీ నెరవేర్చడంలో దయగలదన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన గాయత్రిమాత

**ఆస్పరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన ఆస్పరి సమీప రామతీర్థక్షేత్రంలో వెలసిన వేదమాత గాయత్రిదేవి శ్రీదుర్గాదేవిగా, కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వాసవిమాత దుర్గాదేవిగా, మండల పరిధిలోని జోహరాపురం గ్రామంలో వెలసిన పెద్దమ్మ అవ్వ శ్రీదుర్గాదేవిగా నవరాత్రుల మహోత్సవంలో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంధర్భంగా ఆలయంలో అర్చకులు రూపమోహన్‌శర్మ, మల్లప్ప ఆచారి, సతీష్ ఆచారి,మల్లికార్జుస్వామి అమ్మవారికి గంగాపూజ, మూలమంత్ర జపం, సహస్ర నామం, కుంకుమార్చన, గాయత్రి హోమం తదితర పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైసిపి పార్టీలో మైనార్టీ సీనియర్ నాయకుడికి నిరుత్సహాం...!?

: పార్టీ కమిటిలలో అవకాశం కల్పించకపోవడంతో అసంతృప్తి : సీనియర్‌లకు వైసిపి పార్టీలో గుర్తింపు ఇదేనా అంటూ ఆగ్రహం : 20 ఏళ్ళ రాజకీయంలో సీనియర్‌గా గుర్తించకపోవడం ఆ పార్టీ దౌర్భగ్యం : పార్టీ మోసిన నాయకులను పక్కన పెట్టి క్యాడర్ లేని వారికి కమిటిలో అవకాశం : శ్రీశైలం నియోజకవర్గంలో కొనసాగుతున్న అసమతి రాజకీయాలు : ఆత్మకూరు మైనార్టీ సీనియర్ నాయకుడు బైరాపురం మహెబుబ్‌బాష



**ఆత్మకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు పార్టీ కమిటిలలో సీనియర్ నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిరుత్సహ రాజకీయాలు కొనసాగిస్తున్నారని క్యాడర్ లేని నాయకులకు రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ పట్టణ, మండల కమిటిలలో అవకాశాలు కల్పిస్తూ పార్టీ క్యాడర్ దెబ్బతీసే విదంగా మళ్లీ ఆ పార్టీ నష్ట పోతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు బైరాపురం మహెబుబ్‌బాష మంగళవారం విలేకరులతో మాట్లాడారు గత 20 సంవత్సరాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఏ క్యాడర్ లేకపోయిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహాన్‌రెడ్డి ఆశయం కోసం పార్టీలో పని చేస్తున్నామని అన్నారు. కొందరు నాయకుల మాటలు విని పార్టీ కోసం పనిచేసే సీనియర్ లను పక్కన పెట్టడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటిలలో మైనార్టీ సీనియర్ నాయకులకు నిరుత్సహం పరిచే విదంగా రాజకీయాలు చేస్తున్న నియోజకవర్గ నాయకులను పార్టీ ఆదిష్టానం గుర్తించాలని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణానికి చెందిన రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు శ్రేయోస్సు కోసం పాటుపడుతూ మరో వైపు వైసిపి పార్టీని నమ్ముకొని రాజకీయాలు చేస్తున్న నేపధ్యంలో ఆ పార్టీలో కక్ష్యసాధింపు రాజకీయాలు నేటికి కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహాన్‌రెడ్డి ముందుకు వెళ్తూంటే నియోజకవర్గంలో కొందరు వైసిపి నాయకులు తమ రాజకీయ లబ్దికోసం సీనియర్ నాయకులను పక్కన పెట్టి పార్టీ కమిటిలలో నిరుత్సహానికి గురి చేయడంతో పార్టీలో నేటికి అసంతృప్తి రాజకీయాలు వర్గ విబేదాలతో పాటు అసంతృప్తి రాజకీయాలు కొనసాగించడంపై మైనార్టీ సీనియర్ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## వైకాపా కార్యకర్త కూడాలమృతి తీరని లోటు

**-మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధంవీరరాఘవరెడ్డి**



**రుద్రవరం, సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరానికి చెందిన వైకాపా కార్యకర్త కూడాలతెల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని వైకాపా సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధంవీరరాఘవరెడ్డి అన్నారు. మంగళవారం తెల్లవారుఝూమున గుండెపోటుతో తెల్లయ్య మృతిచెందారన్నారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకన్న గంధంరాఘవరెడ్డి రుద్రవరంలోని ఆయన ఇంటికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతిని తెలియజేసి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి



**ఆస్పరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** అధిక వర్షాల వలన ఉల్లి, టమోటా, ఆముదం, పత్తి పంటల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో వర్షాల వలన నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కర్నూలు జిల్లా వ్యాప్తంగా రైతులు పంటలను నష్టపోయారని, పంటలు చేతికి రాక నీటిలో మునిగి పోయిందని రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని ఆయన కోరారు. నాయకులు సిపిఐ నాయకులు విరుపాక్షి, బడేసాహెబ్, రంగన్న, హానుమంతు, లక్ష్మన్న, లోకప్ప, జయరాముడు, ఏఐవైఎఫ్ నాయకులు లక్ష్మన్న, రమేష్, రామచంద్ర, నాగేష్, వంశీ, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో ప్రతి ఇంటికి లాభం

**తుగ్గలి,సెప్టెంబరు 30,ప్రభాతవార్త:**



జిఎస్టీ సంస్కరణలతో ప్రతి ఇంటికి లాభం చేకూరుతుందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,పగిడిరాయి ఈశ్వర్‌రనెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పగడిరాయి గ్రామంలో నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశ్యాల మేరకు జీఎస్టీ సంస్కరణలపై స్తానికులకు అవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఖర్చుల భారం తగ్గుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని భారీగా తగ్గించాయని, దీని వలన అప్పటి ధరలతో పోల్చితే ఇప్పటి ధరలు తగ్గాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇది పేద మధ్య తరగతి వారికి ఎంతో మేలు జరగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోల మాజీ సర్పంచ్ గుండుమయ్య, లాలప్ప, సుంకయ్య, నాగార్జున, ఫీల్డ్‌అసిస్టెంట్ రాము, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో చేపలు మాయం అవుతున్నాయి..!



**పత్తికొండ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** పందికోన,కొత్తపల్లి గ్రామాల అభివృద్ధి కొరకు రిజర్వాయర్‌లో చేపల ప్లిలను వేసి పెంచి వాటి ద్వారా వచ్చిన అధాయాన్ని రెండు గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా ఒప్పందం కుదిరింది. అయితే దీనిని కొంత మంది చేపల వేలంలో గోల్మాల్ జరుగుతుండము వలన గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడంలేదని పందికోన సిపిఐ శాఖ కార్యదర్శి రవికుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు అంట్లో అన్ని అల్లుడు నోట్లో శనివుందనె సామెత లాగా హాంద్రీ నీవా సుజల స్రవంతి పథకం ద్వారా శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ నుండి కాలువ ద్వారా పందికోన రిజర్వాయర్‌కు నీళ్ళు మళ్ళించి దీంతో పాటు రాయలసీమలోని నాలుగు జిల్లాలకు అందుతున్న కృష్ణాజలాలుచేరుతున్నాయి. అయితే పిల్ల కాలువల ద్వారా కొంత మంది రైతులకు నీరు అందుతున్న ఆశించిన ఫలితం రావడంలేదని ఆయన తెలిపారు. పందికొన రిజర్వాయర్ కింద రెండు గ్రామాలు పందికోన, కొత్తపల్లి గ్రామల రైతులు తమ భూములను కోల్పయారు.దీంతో గ్రామాభివృద్ధితో పాటు వారు అభివృద్ధి చెందడానికి చేపల పెంపకం కుదిరింది. ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజాప్రతినిధులు వారి వద్దకు వేలంపాటదారులు మత్స్యశాఖ అధికారులు కలిసి వేలం నిర్వహించుకొని వెళ్లన్నారనే ఆరోపణలు వస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పంధించి లక్షల్లో మాయం అవుతున్న చేపల ఆదాయం ద్వారా గ్రామంలో సిసిరోడ్లు, దేవాలయాలు, త్రాగునీరు, పాఠశాలలు అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు



**గడివేముల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్సీపీ పార్టీ గడివేముల మండల అధ్యక్షుడు మధుసూదనగుప్తా, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సమస్యలను ఈ క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. సమస్యలు నేరుగా పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్తాయన్నారు. సమస్యల పరిష్కారానికి పార్టీ అధినేత చర్యలు తీసుకుంటారని, ఈ అవకాశాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బొల్లవరం భూపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, బిలకలగూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, బాలచన్ని, నంద్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దసరా వేషాల పోటీలకు మంత్రికి అహ్వానము



**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాలో స్మార్ట్ సిటీ అక్టోబరు 11న తేది రాత్రి 9గంటలకు స్థానిక పద్మావతి నగరులో గల ఇండోర్ స్టేడియంలో నిర్వహించే దసరా వేషాల పోటీలకు రావాలని రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ కు అహ్వానించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ దసరా వేషాలకు సహకరించిన గంగిశెట్టిదీపక్ కుమారును ప్రత్యేకంగా అబినందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి రూ 50000రెండవ బహుమతి రూ 30000మరియు పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరిక రూ 10000 ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్న వారికి మంత్రి అబినందనలు తెలిపారు. దీనికి నంద్యాల జిల్లాలోని అందరు సద్వినియోగము చేసుకోవాలని కోరారు.

## విస్తృతంగా ఎక్సైజ్‌శాఖ దాడులు



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు శ్రీదేవి, హనుమంతరావు, సుధీర్‌బాబుల ఆదేశాల మేరకు ఆలూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. కోడుమూరు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, సిబ్బంది కలిసి హోళగుంద మండలంలోని నెరికితండా, కొత్తపేట, నెరణికి గ్రామాల్లో దాడులు నిర్వహిచారు. దేవరగట్టు మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు నిర్విఘ్నంగా జరుగడానికి కర్నూలు జిల్లా ఎక్సైజ్‌శాఖ వారు దేవరగట్టు పరిసరప్రాంతాల్లో విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎక్సైజ్ అధికారులు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కర్రలకు మద్యం తోడైతే పుర్రలు పగలడం ఖాయం, నాటుసారా తాగుటం ఆపుదాం-ఆనందంగా బన్ని ఉత్సవాలు జరుపుదాం, మద్యానికి కర్రలో తోడైతే ఫ్యామిలీకి బాధలు తప్పవు అన్న నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.

## 50 శాతం రాయితీలతో ఆర్.జి.ల్యాబ్ సేవలు

**- అన్నివర్గాల వారికి ల్యాబ్ సేవల్లో రాయితీ అందిస్తున్నాం - ల్యాబ్ ప్రొపరేటర్ జి.కాశీంస్వామి**




**ఆదోనిలీగల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త;** మానవసేవే.... మాధవసేవ అన్న నినాదంతో తమ ఆర్.జి.ల్యాబ్‌రేటరీ కేంద్రంలో ప్రతి రోగికి ల్యాబ్ పరీక్షలు చేసిన అనంతరం అయిన బిల్లులో 50 శాతం రాయితీలతో సేవలు అందించడం జరుగుతుందని ఆర్.జి.ల్యాబ్ కేంద్రం అధినేత జి.కాశీంస్వామి తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఆదోని పట్టణంలో ఎస్సీ హాస్టల్ (బాలుర వసతి గృహం) సమీపాన ఆర్.జి.ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యోగులు, రేషన్‌కార్డులు కలిగిన వ్యక్తులు, అన్ని శాఖలు, పేద, బలహీనవర్గాలకు చెందిన ప్రజలు ఈ ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అలాగే తమ ఆర్.జి. వెజిటబుల్ మార్కెట్‌లో కూరగాయలు రాయితీతో సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యమే.... మహాభాగ్యం కావునా అర్హత కలిగిన ప్రతిఒక్కరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతిఒక్కరూ మానవతా దృకృథంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## రైతు గ్రూపు సభ్యులకు కిసాన్ డ్రోన్‌లు పంపిణీ

**- డ్రోన్‌లను సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**గడివేముల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామానికి చెందిన రైతు గ్రూపు సభ్యులకు కిసాన్ డ్రోన్‌లను మంగళవారం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం రైతు గ్రూపులకు రూ.8 లక్షలు ప్రభుత్వ సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ ఆర్‌కేవీవై పథకం కింద రైతు గ్రూపులకు కిసాన్ డ్రోన్‌లు ఇస్తుందని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా పురుగుమందులు, నానో యూరియా, నానో డీఏపీ పంటలకు సులభంగా పిచికారి చేసుకోవచ్చన్నారు. డ్రోన్లు, సాంకేతికతను ఉపయోగించడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కె.పవన్‌కుమార్, గని గ్రామ నాయకులు వి.మురళీమోహన్‌రెడ్డి, వై.హర్షవర్ధన్, గడివేముల ఎఫ్‌పీఓ గ్రూపు సభ్యులు, బిలకలగూడూరు నాయకులు పి.జయప్రకాష్‌రెడ్డి, వి.సుదర్శన్‌రెడ్డి, అరుణాచలం గ్రూపు సభ్యులు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సుబేతుల్లా, రైతులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ కేంద్రంపై కేంద్ర ప్రభుత్వ అధికారుల విచారణ

**- వర్చువల్‌గా విచారించిన అధికారులు - ఆరోగ్యసేవల అమలుపై అధికారుల సంతృప్తి**



**మంత్రాలయం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త;** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఆయుష్మాన్ కేంద్రం పనితీరును కేంద్ర ప్రభుత్వ అధికారులు మంగళవారం విచారణ చేశారు. నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ మూర్తుజావలి ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలకు ఈ ఆయుష్మాన్ కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలు, బాలింతలు, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలుసుకున్నారు. నెలలో ఒకమారు గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, పాఠశాల హెచ్‌ఎంలు తదితర ప్రత్యేక కమిటీతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని మంత్రాలయం వన్, టూ, త్రీ పరిధిలోని చెట్నహళ్లి, వగరూరు, వి.తిమ్మాపురం, రాంపురం గ్రామాల్లో ఉన్న కేంద్రాల విచారణ పూర్తి అయినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సుజాత, నారాయణ, సీహెచ్ఓ వినోద్‌కుమార్, ఏఎన్‌ఎంలు మంగమ్మ, సుశీలమ్మ, కుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలమట్టమైన మట్టి మిద్దె

**- నిరాశ్రయులైన బాధితులు - పాడై పోయిన తిండిగింజలు, దుస్తులు**
**- బాధితుడికి రూ.లక్ష నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం**



**మంత్రాలయం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఓ మట్టి మిద్దె కూలిపోయి నేలమట్టమయ్యింది. బాధితుడి తిండి గింజలు, దుస్తులు నాశనమయ్యాయి. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన బోయ యాగంటి లక్ష్మయ్య అనే వ్యక్తి కుటుంబం గృహం నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ మట్టి మిద్దెలోనే నివాసముంటున్నాడు. అయితే మండలంలోని గ్రామాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి సోమవారం మధ్యాహ్నం ఈ మట్టిమిద్దె ఒక్కసారిగా కుప్పకూలిపోయి నేలమట్టమయ్యింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న తిండి గింజలు, దుస్తులు, సామాన్లు ధ్వంసమయ్యాయి. తద్వారా బాధితుడికి సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లింది. మట్టిమిద్దె కూలిపోవడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. కావునా ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## బారత రాజ్యాంగములో లైకిక సామ్యావాదన పదాలు తొలగిస్తే సహించం



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** బారత రాజ్యాంగంలో లౌకిక సామ్యవాద పదతు తొలగించడానిక యత్నిస్తే సహించేది లేదని పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కరీంభాష అన్నారు. మంగలవారము స్థానిక జమ్మలమడుగు చౌరస్తావద్ద ఉన్న అంబేద్కరు విగ్రహానికి పూలమాల వేసి అక్టోబరు 9న విజయవాడలోదర్నా చౌక్ తలపెట్టిన దర్నా నిరసన పోస్టర్లను వారు అవిస్కరించారు. ఈసందర్భముగా కరీంభాస మాట్లాడుతూ బిజెపి లౌకిక సామ్యవాద పలాలను తొలగించాలని గత 15 సంవత్సరాలుగా కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టడములో మా వంతు పూర్తిమద్దత్తు ఉంటుందని చెప్పారు, అందు వల్ల అక్టోబరు 9న విజయవాడము ప్రజాస్వామ్య వాదులవదు కదలిరావాలని పిలుపు నిచ్చారు.

## కార్డుదారులకు స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

**- టీడీపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు లబ్ధి**
**- తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య**



**ఆలూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ;** హొళగుందలోని బీసీ కాలనీ, బుడుగల జంగం కాలనీల్లో మంగళవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్య దర్శి వైకుంతం శివప్రసాద్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య, కూటమి నాయకులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, జనసేన మండల కన్వీనర్ అశోక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందిందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజల నిత్యావసర ధరలు, గృహోపకరణాల వస్తువులు, వాహనాలు తదితర వస్తువులు అతి తక్కువ ధరకే లభ్యమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, డీలర్ లింగప్ప, టీడీపీ నాయకులు మల్లికార్జున, హుసేన్‌పీరా, లక్ష్మన్న, వీరేంద్ర, హనుమంతు, కోనేరు భాస్కర్, మంగయ్య, సిద్ధిక్‌సాబ్ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు**
**- నీట మునిగిన పంటలను పరిశీలించిన వైసీపీ నాయకులు**



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెలిమిల్ల, పాములపాడు, ఇస్కాల, భానుముక్కల, మద్దూరు గ్రామాల్లో పంటలు నీటమునిగి పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వైసీపీ మండల కనీ ్వనర్ టి నాగరాజు అన్నారు. మంగళవారం నీటిమునిగిన పంటలను వైసీపీ నాయకులు పరిశీలించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ పాములపాడు మండలంలో పంటలు పూర్తిగా నీటిమునిగి దెబ్బతిన్నప్పటికి ప్రజాప్రతినిధులు పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. రైతులకు అండగా ఉంటుందన్న ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించి ఎరువులు, విత్తనాలు రబీ సీజన్‌కు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బాలు నాయక్, ఎస్టీసెల్ కనీ ్వనర్ రామకోటి నాయక్, నాయకులు శివలింగం, వుశేన్, హిదాయతుల్లా పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో వాసవీమాత...



**కౌతాళం, సెప్టెంబరు30, ప్రభాతవార్త;** దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా మండలకేంద్రమైన కౌతాళంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఆలయ పురవీధుల్లో పలక ఉత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులు చేపట్టారు.

## అహోబిలంలో జిల్లా కలెక్టర్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం క్షేత్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మద్రాస్ హైకోర్టు జస్టిస్ పి టి ఆశా శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కుటుంబానికి, హైకోర్టు జస్టిస్ పి టి ఆశాలకు వేదపండితులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో వేరు వేరుగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి వేరు వేరుగా పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, తమిళనాడు హైకోర్టు జస్టిస్ ఆశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కమీషనర్ గారు మా ప్రాణాలు పోతే కాని స్పంధించరా



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మున్సిపల్ కమీషనర్ గారు మా ప్రాణాలు పోతేగాని స్పంధించరా అంటూ పట్టణంలోని 38వ వార్డు వైయస్సార్ నగర్ రెండవ లైన్ స్తానికులు ఆవేదన. రోడ్డు అంత మురికినీరు, కంపచెట్లు, కాలువ బూడిపోయి చెత్త చెదారం విపరీతంగా పెరిగిపోయి విషసర్పాలు, తేళ్ళు తిరుగుతు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, చిన్నారులను, వృద్దులను, వికలాంగులను బయటికి పంపే పరిస్థితి లేదని, రాత్రి అయిందంటే బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నామని దీనిపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని కావున ఇప్పటికైన తగు చర్యలు తీసుకొని మా సమస్యను పరిష్కారించాలని, అధికారులను, పాలకులను కోరుతున్నామని వారు తెలిపారు.

## శ్రీ దుర్గాదేవిగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి



**నందికొట్కూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా పట్టణంలో వెలసిన శ్రీవాసవికన్యకాపరమేశ్వరీదేవి మంగళవారం తొమ్మిదవ రోజు శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వారు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధినిదేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత



**రుద్రవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దేవీ నవరాత్రిఉత్సవాల సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్ధినిదేవిగా మంగళవారం దర్శనమిచ్చారు. ఈ విశేష అలంకారాన్ని తిలకించేందుకు రుద్రవరం నుంచే కాకుండ పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు,ఆర్యవైశ్యులు తరలివచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ధరించే శక్తివంతమైన రూపాల్లో మహిషాసురమర్ధిని ఒకటి. ఈ రూపంలో దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి లోకానికి శాంతిని కలిగించింది. ఈ రూపం అహంకారం, అజ్ఞానం వంటి దుష్టశక్తులపై సత్యం, ధర్మం సాధించిన విజయాన్ని దుర్గాదేవి అనంతమైన శౌర్య పరాక్రమాలను తెలియజేస్తుంది. ఈ రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తులకు కష్టాల నుంచి విముక్తి, విజయాలు లభిస్తాయని నమ్మకం, అమ్మవారిసేవలో పూజాదాతలుగా చోళవేటిసూర్యనారాయణ, రామచంద్రయ్య, సుబ్బారావు, సురేష్, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఆర్యవైశ్కసంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్లబాలనరసింహయ్య, కార్యదర్శి పాలూరుసుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, యువజనసంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తన్మయత్వంలో మునిగిపోయారు. దేవస్థానం తరపున భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## అమ్మవారి దయతో అందరు బాగుండాలి:కమిటీ సభ్యులు



**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవర్త :** నంద్యాల పట్టణంలోని విశ్వనగర్‌కాలనీలోని సాయిబాబాగుడి ఆవరణం నందు దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కో అవతారంలో పూజలు అందుకుంటున్నారు. కమిటీపెద్దలు మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో తులతూగి సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని, వ్యాపారస్తులు సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్క హిందువు హిందూ ధర్మాన్ని పాటించాలన్నారు. ప్రతి ఒక్క హిందువు ఛత్రపతి శివాజీ చరిత్రను గుర్తు చేసుకోవాలని కమిటీపెద్దలు సూచించారు. అమ్మవారికి కమిటీపెద్దలు, భక్తాదులు నియమ పద్దతులతో పూజలు జరిపారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం భక్తులకు భోజనాలు ఏర్పాటుచేశారు. కమిటీపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

**పేరు మార్పు ప్రకటన**

నేను, వసగిరి లక్ష్మీదేవి W/o వి . సుధాకర్ అడ్రస్ హెచ్.నెం. 1/65, బి.సి. కాలనీ, బిల్లేకల్లు గ్రామం, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా. నా పేరును ఎస్. అరుణ నుండి వసగిరి లక్ష్మీదేవిగా మార్చుకున్నాను. దీనికి సంబంధించి 12/8/25 తేదీన, ఆదోని, కర్నూలు జిల్లా, ఏపీ లోని నోటరీ పబ్లిక్ సమక్షంలో అఫిడవిట్ అమలు చేయబడింది.

# చౌడేశ్వరీదేవికి.. ప్రత్యేక పూజలు చేసిన బీసీ రాజారెడ్డి

- నందవరం చౌడేశ్వరీదేవి ఆలయంలో ఘనంగా దేవిశరన్నవరాత్రుల మహోత్సవాలు
- దుర్గాష్టమి సందర్భంగా మహాదుర్గాలంకరణలో శ్రీచౌడేశ్వరీ మాత
- ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
జిల్లా ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో బనగానపల్లె పట్టణ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దసరా పండుగ సందర ్భంగా ఈనెల 22 నుంచి దేవిశరన్నవరాత్రి మహోత ్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి, ఆలయ అసిసె ్టంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిల ఆహ్వానం మేరకు మంగళవారం బీసీ రాజారెడ్డి నందవరం చేరుకొని చౌడేశ్వరీ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికిచేరుకున్న బీసీ రాజారెడ్డికి పివి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక మండపంలో దుర్గాష్టమి సందర్భంగా మహాదుర్గా అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథ్‌రెడ్డి చౌడేశ్వరీదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీసీ రాజారెడ్డి మంజునాథరెడ్డిలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. నందవరం శ్రీచౌడేశ్వరీదేవి ఆలయానికి ఎంతో పురాతన చరిత్ర ఉందని బీసీ రాజారెడ్డి అన్నారు. నందన చక్రవర్తి కోరిక మేరకు కాశీ నుంచి సాక్ష్యం చెప్పెందుకు వచ్చి నందవరంలో కొలువై భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిందన్నారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తున్న పివి కుమార్‌రెడ్డి సేవలను అభినందించారు.

# వెల్దుర్తి సిహెచ్‌సిలోకి.. వెళ్లాలంటే బురదలో కాలుపెట్టి పోవాల్సిందే

- సిసి రోడ్డు నిర్మాణం చేపడతామని అధికారులు, ప్రజాప్రతినిధుల హామీఏమైనట్లు.?



**వెల్దుర్తి, సెప్టెంబర్30, ప్రభాతవార్త :**
వెల్దుర్తి సిహెచ్‌సిలోకి వైద్యులైనా, రోగులైనా, సిబ్బంది అయిన చినుకు పడిందంటే గుంతల్లో నిల్వ ఉన్న మురికినీటిలో కాలు పెట్టాల్సిందే ఇది ఇక్కడి పరిస్థితి. కోట్లాది రుపాయలు వెచ్చించి 30 పడకల ఆసుపత్రిని నిర్మించారే కాని మెయిన్ రోడ్డు నుంచి ఆసుపత్రి ప్రవేశద్వారం వరకు మట్టిరోడ్డు వేసి వదిలేశారు. అది కాస్తా ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారిపోయింది. ఈ వైద్యశాలకు జిల్లాఅధికారులు, స్పెషల్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, డిఎంఅండ్‌హెచ్‌ఓ, డిసిహెచ్ అధికారులు, పజాప్రతినిధులు చాలా మంది ఆకస్మిక తనిఖీ చేసి వెళ్లారు. ఆ సమయంలో సిహెచ్‌సిలో మెయిన్ రోడ్డు నుంచి కలుపుతూ సిసి రోడ్డు వేయించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారు హామీ ఇచ్చారు కాని ఆ హామీ ఏమైనట్లు అని ఆసుపత్రికి వచ్చే రోగులు, మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్ నిర్మాణ సమయంలో కూల్చిన రాళ్లు మట్టిని సైతం మార్చురీ వైపు అలాగే ఉంచడంతో పార్కింగ్‌కు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక వర్షం నీరు ఆ మట్టిరోడ్డులో ఉన్న గుంతల్లో నిల్వ ఉండడంతో దోమలు ప్రబలి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకు, చిన్నారులకు, విధుల నిర్వహణలో ఉన్న వైద్యసిబ్బంది అనారోగ్యానికి, జ్వరాల బారిన పడుతున్నారు. ఆసుపత్రిలో ఇంకా మౌలికవసతులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

# బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కుల పంపిణీ

- సీఎం సహాయ నిధి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**గడివేముల, సెప్టెంబరు30, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలో అనారోగ్యానికి గురైన బాధితులకు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను తిరుపాడు టీడీపీ నాయకుడు బి.వి.ఎన్.రాజు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపాడు గ్రామానికి చెందిన దాసరి నాగలక్ష్మమ్మకు రూ.1.30 లక్షలు, వడ్డే బండి హేమలతకు రూ.25,574 చొప్పున అందించామన్నారు. లబ్ధిదారుల్లో ఒకరైన దాసరి నాగలక్ష్మమ్మ కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీవీఎన్ రాజు మాట్లాడుతూ మా గ్రామంలో ఒకేరోజు దాదాపు రూ.1.60 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా గ్రామంలో గడిచిన ఈ ఆరు నెలల్లో ముగ్గురు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా దాదాపు రూ.2 లక్షలు లబ్ధి పొందారన్నారు. ఇందుకోసం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా-ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల, సెప్టెంబరు, 30, ప్రభాతవార్త**
ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పత్తి, వరి, వేరుశనగ రైతులు తీవ్రనష్టాల బారిన పడ్డారు. వీరి సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిసా ్తమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పర్యటించారు. గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే సూపర్ జీఎస్‌టీ సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని వీదులలో పర్యటించి సీసీరోడ్డు, మురికి కాలువల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ఊరి చెరువుకు నీటిసమస్య లేకుండా చూడలని ప్రజలు కోరడంతో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని బీవీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ శివార్లలో రైతులు వర్షంకు తడిసిన పత్తి పంటను ఆరబోసుకున్నరు. గమనించిన ఎమ్మెలే ్య బీవీ పత్తి రైతు దగ్గరకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తాము సాగు చేసుకున్న పంట కురిసిన వర్షాల కారణంగా తడిసిపోయి నల్లగా మారి పోతుందని తమ సమస్యను పరిష్కరిచాలని కోరారు. ఇందుకు స్పందించిన బీవీ రైతులకు పడే ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేకు గట్టి చర్యలు తీసుకుంటుమన్నారు. అలాగే గంజహళ్లి బడేసాహెబ్ స్వామి వారి సమాదిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఏవో హేమలత, మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, నజీర్‌సాహెబ్, కుర్నూరు రమణ, రహంతుల్లా, రాపురం రఫీక్, కాంట్రాక్టర్ షేక్షావలి, ఫకృద్దిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా దక్షిణకోరియా పర్యటన



**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రబాతవార్తప్రతినిధి :**
రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా దక్షిణ కోరియా పర్యటన సాగుతోందని రాష్ట్ర రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు .మంగళవారనఉ దక్షిణకో రియానుండి పోన్‌లో ప్రబాతవార్తప్రతినిధితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సర్వతోముఖాబివృద్ధి చెందుతుందని చెప్పారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు రాష్ట్రాని దేశంలోనే అగ్రగామిక తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. అయన సారథ్యంలో మేమంతా పని చేయడము ఎంతో గర్వంగాఉందని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో పరిశ్రమ స్థాపనకు సరిఅయిన సమయం అదే అన్నారు పరిశ్రమలు స్థాపించడానికి ఇక్కడ ఎవరికైన ద్వారాలు తెరచి ఉంటాయని చెప్పారు. మానాయకుడి పానలో రాష్ట్రం సర్వతోముఖాబివృద్ధి చెందడము కాయమన్నారు. దక్షిణకోరియా పర్యటలో బాగంగా మంగళవారము అదేశ రాజదాని అయిన సియోల్‌లో రాష్ట్ర అదికారులు దక్షిణకోరియాలోని ఇండియా ఏపిఈడిమి అదికారులతో కలిసి బృందముగా ఏర్పడి దక్షిణకోరియా రాజదానిలోని కియా కార్లపరిశ్రమల హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించామన్నారు. అక్కడ కియా సీరియర్ వౌస్ ప్రసిడెంట్ ఇతర అదికారులతో సమావేషమైనామన్నారు. మార్కెట్ లో కియా కార్ల అమ్మకాలు కియా యూనిట్‌ల విస్థరణతో పాటు ఏపిలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారము ప్లాంట్ విస్థరణ వంటి అంశాలపై చర్చించామన్నారు. సియం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపిలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిదులకు వివరించామన్నారు. విశాఖలో నవంబరులో జరిగే పెట్టుబడుదారుల సదస్సు కియా ప్రతినిదులను అహ్వానించామని చెప్పారు.

# అటవీశాఖలో వేటగాళ్ల కోసం.. డ్రోన్ కెమెరాలతో అన్వేషణ..!

: ఆత్మకూరు వన్యప్రాణి విభాగంలో అటవీశాఖ అధికారులు సిద్ధం
: 24గంటలు అప్రమత్తంగా అటవీశాఖ అధికారులు
: నల్లమల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు, వేటగాళ్ల కదలికలపై నిఘా
: ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో



**ఆత్మకూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
నల్లమల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్ల కోసం డ్రోన్ కెమెరాలతో అన్వేషణ చేసేందుకు అటవీశాఖ అధికారులు సిద్దంగా ఉన్నారని ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో అన్నారు. విజయదశమి పండుగను దృష్టిలో ఉంచుకోని నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు డివిజన్ పరిధిలో అటవీ ప్రాంతంలో నివశించే గ్రామీణ ప్రాంత ప్రజలు స్మగ్లర్లు వేటగాళ్లపై కదలికలపై నిఘా ఉంచే విదంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి, పగలు తేడా లేకుండా విధి నిర్వహణలో అటవీశాఖ సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా ముందున్నారని వివరించారు. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు డివిజన్ పరిధిలో వెలుగోడు, బైర్లూటి, నాగులూటి, శ్రీశైలం, ఆత్మకూరు రేంజ్‌ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా అడవిలోకి ప్రవేశిస్తే కఠినమైన చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు అటవీశాఖలో అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ వేటగాళ్లు, స్మగ్లరుల కదలికలపై నిఘా ఉంచే విదంగా సమాచారం ఉండాలని వివరించారు. గత వారం రోజుల నుంచి డివిజన్ పరిధిలో అటవీశాఖ సిబ్బందికి హైలర్టు చేసి డ్రోన్ కెమెరాల ద్వారా స్మగ్లర్లును వేటగాళ్లను అదుపు చేసే విదంగా అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో విధులు నిర్వహించే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో తెలియజేశారు.

# అన్న క్యాంటీన్లపై పర్యవేక్షణ తప్పనిసరి..



**కర్నూల్ కార్పొరేషన్. సెప్టెంబర్ 30.ప్రభాతవార్త :**
కోఆర్డినేటర్లకు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం.. మూడు పూటలా తనిఖీ చేయాలని సూచ.. ఆహార నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టీకర.. పరిసరాల పరిశుభ్రత, శుభ్రంగా ఆహారం వడ్డించాల్సిందే.. అభివృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలి. నగరంలోని 5 అన్న క్యాంటీన్లపై కోఆర్డినేటర్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి రోజు మూడు పూటలా స్వయంగా తనిఖీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి, సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు అందించే అన్నపూర్ణ భోజనంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, ఆహార నాణ్యతను మూడు పూటలా కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. వడ్డించే సమయం, పరిసరాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, శ్రద్ధగా ఆహారం వడ్డించడం అన్నీ తప్పనిసరిగా పాటించాలని, ఆహారం వడ్డించే సిబ్బంది చేతులకు బ్లౌజులు, రక్షణ వస్త్రాలు వేసుకోవాలని సూచించారు. అలాగే నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ ప్లాజా వద్ద పెయింటింగ్ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, అక్కడ వర్క్ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయానికి ధర్మప్రచారరథం విరాళం



**శ్రీశైలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**
శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి ఆలయానికి హైదరాబాద్ కు చెందిన భక్తుడు బాలం సుధీర్ దేవస్థానానికి ధర్మప్రచార రథాన్ని విరాళంగా సమర్పించారు సుమారు రూ. 72 లక్షల వ్యయంతో ఈ రథాన్ని రూపొందించినట్లుగా దాత తెలిపారు ఆలయ నమూనాలో రూపొందించిన ధర్మ ప్రచారరథంలో శ్రీస్వామి అమ్మవార్ల అనుకృతమూర్తులు, కల్యాణమూర్తులు నెలకొల్పారు వాహనానికి ముందువైపు సాక్షిగణపతిస్వామి ప్రతిరూపాన్ని రథానికి వెనుకవైపు దక్షిణామూర్తి, కుడివైపున గణపతి, కుమారస్వామిని నెలకొల్పారు గంగాధర మండపం వద్ద ఈ ధర్మప్రచారరథానికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దేవస్థానం ఈవో యం.శ్రీనివాసరావు, దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ రమేష్ నాయుడు ధర్మ ప్రచార రథం విరాళ కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో దేవస్థానం తరుపున ధర్మప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రకటనలో తెలుపగ అనంతరం దాత మాట్లాడుతూ దేవస్థానానికి ధర్మప్రచారరథాన్ని సమర్పించడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామని శ్రీస్వామి అమ్మవార్ల అనుగ్రహంతో తమకు ఈ అదృష్టం కలిగిందన్నారు...

# నాటుసారా కట్టడికి చర్యలు

- ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత



**ఆలూరు, సెప్టెంబరు30, ప్రభాతవార్త;**
దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా పరిసర ప్రాంతాల్లో నాటుసారా, కర్ణాటక మద్యం సరఫరాను పూర్తిగా కట్టడి చేస్తున్నట్లు ఆలూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ లలిత తెలిపారు. మంగళవారం హొళగుంద మండలంలోని నెరణికితండా, కొత్తపేట, నెరణికి గ్రామాల్లో కోడుమూరు ఎక్సైజ్ ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, కర్ణాటక మద్యాన్ని అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాలను అన్నివర్గాల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. దేవరగట్టులో బన్ని ఉత్సవాల్లో మద్యం సేవించి ఎవరూ పాల్గొనరాదన్నారు. ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వివరాలను తమకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరగట్టు బన్ని ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- డిఎస్‌పి వెంకటరామయ్య



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
దేవరగట్టులో దసరా రోజున జరిగే బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని, ఈ మేరకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేపట్టినట్లు పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య తెలిపారు. ఈ మేరకు వెంకటరామయ్య సారద్యంలో మంగళవారం పోలీసులు అరికెర, బిలేహాలు, నెరిణికి తండా, కొత్తపేట గ్రామాల్లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈన తనిఖీల్లో పోలీసులు అనుమానాస్పద వ్యక్తులను విచారించగా వివిధరకాలైన కర్రలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతకు ముప్పుగా మారే అవకాశము ఉన్న 200 మందిపై బైండోవర్ కేసలు నమోదు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఆలూరు పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో డిఎస్‌పి వెంకటరామయ్య మాట్లాడుతూ బన్నీ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఎవరు శాంతిభద్రతలను ఉల్లంఘించేందుకు యత్నించినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవం సందర్భంగా భారీగా భక్తులు, ప్రజలు చేరుకునే దేవరగట్టులో రద్దీని దృష్టిలో ఉంచుకుని భారీసంఖ్యలో పోలీసు బలగాలను మొహరించామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జోహారాపురంలో సయ్యద్ అల్లబకాష్ వలి ఉరుసు

**కర్నూలు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు నగరం లోని జోహారాపురం లో ఈ నెల 03102025 శుక్రవారం గంధము, 04102025 శనివారం ఉరుసు (తట్టీలు ), 05102025 ఆదివారం కిస్తీలు (జియారత్ )ఉరుసు మహోత్సవం జరుగుతుందని దర్గా ముత్తవలి(నిర్వాహకులు )సయ్యద్ అల్లాఉద్దీన్ షరీఫ్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సయ్యద్ అల్లా ఉద్దీన్ షరీఫ్ పాషా మాట్లాడుతూ జోహారాపురము గ్రామం లో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కలిసి మతసామరస్యానికి ప్రతీకగా 3 రోజులు జరుపు కుంటారని, ఈ ఉరుసు కు జిల్లా నలుమూలలనుండి హాజరు అవుతారని చెప్పారు. గత 372 సంవత్సరాల నుండి ఈ ఉరుసు మహోత్సవం జరుగుతుందని, కావున భక్తులందరు ఉరుసు మహోత్సవం నకు హాజరై సయ్యద్ అల్లాబకష్ వలి గారి దయకు పాత్రులై, ప్రసాదం స్వీకరించి, జయప్రదం చేయవలెనని కోరారు. ఈ ఉరుసు సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ బల్బులతో అలంకరించారని తెలిపారు.

# స్మార్ట్ కార్డులు పంపిణీ



**ఆదోని రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**
స్మార్ట్ కార్డులు పంపిణీ సులభంగా రేషన్ అందించడమే లక్ష్యం మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో వీఆర్వో సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కొ త్తస్మార్ట్ కార్డు పంపిణి డీలర్లు నరసప్ప వెంకటేశు సుధాకర్ లు వీఆర్వో తో కలసి డోర్ టు డోర్ తిరుగుతూ మంగళవారం స్మార్ట్ కార్డు పంపిణీ చేయడం జరిగింది

# దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ,,

: అమ్మవారి దర్శనంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**చిప్పగిరి, సెప్టెంబర్, 30 ప్రభాతవార్త:**
దసరా ఉత్సవాలలో భాగంగా దేవి శరన్నవరాత్రులను భక్తులు, ప్రజలు, మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. మంగళవారం నేమకల్లు గ్రామంలో గ్రామ పెద్దలు, అమ్మవారి కమిటీ సభ్యులు, మరియు వేద పండితులు రాము శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని రాముశాస్త్రి కనుల విందుగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి కి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం గ్రామ ప్రజలందరికీ మరియు మహిళలకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. అమ్మవారి కమిటీ సభ్యులు వినోద్, వెంకటేష్, కన్నా, సుధాకర్, రాము, వీరేష్, వీరభద్రి, ఎర్రిస్వామి, మహేష్, శ్రీనివాసులు, ఉదయ్, గోరా, విష్ణు పాల్గొన్నారు.

# విజయదశమి పండుగను ప్రశాంతంగా జరుపుకుందాం

: ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్



**ఆత్మకూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
విజయదశమి పండుగను పురష్కరించుకుంటున్న సందర్భంగా సంప్రదాయ పండుగలను సోదరబావంతో అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలసి మెలసి జరుపుకోవాలని ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 9రోజులు శరణ్య నవరాత్రుల బ్రహ్మోత్సవాలను నిర్వహించుకోని విజయదశమి పండుగను పురష్కరించుకున్న విదంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలసి మెలసి ఉండే విదంగా పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. విజయదశమి పండుగ సందర్భంగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ పరిధిలో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉల్లిపంటను పారబ్రోసిన రైతు

**క్రిష్ణగిరి, సెప్టెంబర్30, ప్రభాతవార్త**
ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతన్నలకు కష్టకాలం దాపురించింది. ప్రభుత్వాలు ఎం దరికో తాయిలాలు ప్రకటిస్తున్న రైతులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు క్రిష్ణగిరి మండలంలోని ఆలంకొండ గ్రామానికి రైతు మూలింటి మనోజ్ రెండు ఎకరాల్లో ఉల్లిపంట సాగు చేశాడు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో అలాగే మార్కెట్‌కుమూడు రోజు లు సెలవు దినాలు రావడంతో పంట ఎక్కడ అమ్ముకోవాలో దిక్కుతోచక ఉల్లిపంటను ట్రాక్టర్‌లో తరలించి రోడ్డు ప్రక్కన పడివేశాడు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పంట సాగు చేసి పంట పండించిన పంట చేతికి వచ్చి దిగుబడి బాగు ఉందని సమయంలో ధర పత నం కావడంతో రైతులకు గడ్డుపరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి అని కోరారు.



# వైసీపీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎసా ్సర్ పార్టీ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి నాయకులు తమ అరాచకాలకు అడ్డుకట్ట వేయకుంటే భవిష్యత్తులో వారి లెక్కలు సరిచేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకున్న ఏ ఒక్క అధికారిని కూడ విడిచిపెట్ట ప్రసక్తిలేదన్నారు. వైఎస్సార్ పార్టీ శ్రేణులు తమపై జరుగుతున్న అన్యాయాలను ఈక్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదుచేయాలని కోరారు. పట్టణ వైఎసా ్సర్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలు పూర్తిచేయాలని, పార్టీకి విధేయత, క్రమశిక్షణ గల కార్యకర్తలకు అనుబంధ సంఘాల కమిటీలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. గతంలో కార్యకర్తల విషయంలో కొన్నితప్పులు చేశామని మళ్లీ అలాంటి తప్పులు జరగవని కార్యకర్తలకు హామి ఇచ్చారు. అందరు మనవారే అని మోసపోయామని 2029లో జగన్ 2.0ను తప్పక చూస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసీపీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాయిద్ వుశేన్, వైసీపీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఫైజ్, బనగానపల్లె నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ అబ్దుల్ ఖైర్, భానుముక్కల సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, జిపి వెంకటరామిరెడ్డి, కుమ్మరి సురేష్, గోపాల్, కిట్టు, జగదీశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, జాబిద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.